RNI No: APTEL/2018/76747



Wanted Reporters: 9618907705

# నవతరం

DYNAMIC EDITION తెలుగు దినపత్రిక

| హైదరాబాద్ | శుక్రవారం | సంపుటి: 9 | సంచిక: 241 | పేజీలు: 04 | వెల: 5 /- | 04 సెప్టెంబర్ 2026 |

## చెరసాలలో జననం.. రేపల్లెలో బాల్యం..

# నేడే లోకాలను ఏలే బాలగోపాలుని జన్మాష్టమి





కురుక్షేత్రంలో గీతాచార్యుడు.. లీలామయుడి జీవితమే ఒక మహా కావ్యంఉట్టి కొట్టడం నుంచి గీతా పారాయణం వరకు - సనాతన సంప్రదాయంలో కృష్ణాష్టమికి ఉన్న విశిష్టతే వేరుభాద్రపద మాసం, కృష్ణ పక్షం, అష్టమి తిథి, రోహిణి నక్షత్రం, అర్ధరాత్రి వేళ, వృషభ లగ్నం... జ్యోతిష్య శాస్త్ర ప్రకారం ఈ ఐదు అంశాలు కలిసిన అపురూప సమయంలో, ధర్మం క్షీణించి అధర్మం విజృంభించిన ద్వాపరయుగ సంధిలో శ్రీమహావిష్ణువు తన ఎనిమిదవ అవతారంగా భూమిపై అవతరించాడు. ఆ అవతారమే శ్రీకృష్ణావతారం. మధురానగరంలో కంసుడి కారాగారంలో దేవకీదేవి అష్టమ గర్భాన, వసుదేవుని తనయుడిగా ఆ పరమాత్మ జన్మించిన పవిత్ర రోజునే మనం శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకులాష్టమి, కృష్ణాష్టమి అని పిలుచుకుంటాం. ఈరోజు యావత్ భారతావని కృష్ణ నామస్మరణతో పులకిస్తోంది. యాదవ వంశంలో జన్మించి, యదువంశాన్ని ఉద్ధరించి, యావత్ ప్రపంచానికి గీతను అందించిన ఆ జగద్గురువు జయంతిని యాదవులంతా ఎంతో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ.శ్రీకృష్ణుని జననం వెనుక ఒక గొప్ప పరమార్థం ఉంది. తన చెల్లెలి ఎనిమిదవ సంతానం చేతిలో తనకు మరణం ఉందని ఆకాశవాణి చెప్పడంతో కంసుడు దేవకీ వసుదేవులను చెరసాలలో బంధిస్తాడు. వారి ఏడుగురు పిల్లలను అతి కిరాతకంగా చంపుతాడు. ఎనిమిదవ వాడైన శ్రీకృష్ణుడు జన్మించగానే ఆ చెరసాలలోనే అద్భుతాలు జరుగుతాయి. సంకెళ్లు విడిపోతాయి, కాపలాదారులు మాయానిద్రలోకి జారుకుంటారు, యమునా నది పొంగుతూ దారి ఇస్తుంది, ఆదిశేషుడు గొడుగు పడతాడు. వసుదేవుడు ఆ బాలుడిని గోకులంలోని నందుడు, యశోదల ఇంటికి చేర్చి, అక్కడ అప్పుడే పుట్టిన యోగమాయను తీసుకువస్తాడు. అక్కడి నుంచే ఆ లీలామానుష విగ్రహధారి కథ మొదలవుతుంది. కారాగారంలో పుట్టిన పరమాత్మ, రేపల్లెలో వెన్న దొంగగా, గోకులంలో బాలగోపాలుడిగా ఎదిగి, చివరకు ద్వారకాధీశుడిగా, గీతాచార్యుడిగా ఎదిగిన వైనం సనాతన ధర్మంలోని అత్యంత మధురమైన ఘట్టం.పురాణాలు శ్రీకృష్ణుని స్తుతిస్తూ చెప్పిన ఒక మహా మంత్ర శ్లోకం ఉంది. దీనిని ప్రతి నిత్యం స్మరించడం వల్ల సకల దోషాలు తొలగుతాయని పెద్దలు చెబుతారు.

**వసుదేవసుతం దేవం కంసచాణూర మర్దనం |**
**దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ||**

వసుదేవుని కుమారుడిగా, కంసుడు, చాణూరుడు వంటి దుష్టులను సంహరించినవాడిగా, దేవకీదేవికి పరమానందాన్ని కలిగించినవాడిగా, సమస్త లోకాలకు గురువైన శ్రీకృష్ణునికి నమస్కరిస్తున్నాను అని దీని అర్థం. ఈ శ్లోకం కృష్ణుని జన్మ రహస్యాన్ని, ఆయన అవతార లక్ష్యాన్ని, ఆయన జగద్గురు తత్వాన్ని ఒకేసారి తెలియజేస్తుంది. సనాతన సంప్రదాయంలో కృష్ణాష్టమి వేడుకకు ఉన్న విశిష్టత అంతా ఇంతా కాదు. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఒక సంస్కృతి, ఒక జీవన విధానం. తెల్లవారుజాము నుంచే ఇళ్ల ముందు బియ్యం పిండితో చిన్న చిన్న పాదాల ముగ్గులు పెడతారు. అవి బాలకృష్ణుడు తమ ఇంట్లోకి వస్తున్నట్లుగా భావిస్తారు. దీనినే కృష్ణ పాదాలు అంటారు. పిల్లలకు నెమలి పించం, వెన్న ముద్దతో శ్రీకృష్ణుడిగా, రాధగా అలంకరించి మురిసిపోతారు. యాదవ కుటుంబాల్లో ఈరోజు ఇంటిల్లిపాదీ కొత్త బట్టలు వేసుకుని, గోపూజ చేసి, పిల్లలను కృష్ణుడిగా అలంకరించడం అనేది తరతరాల సంప్రదాయం.ఈరోజు ఉపవాసం, జాగరణకు ఎంతో ప్రాధాన్యత ఉంది. భక్తులు రోజంతా ఉపవాసం ఉండి, అర్ధరాత్రి కృష్ణుడు జన్మించిన తర్వాత పూజ చేసి, ప్రసాదం స్వీకరిస్తారు. దీనినే కృష్ణాష్టమి వ్రతం అంటారు. ఇంట్లో అటుకులు, వెన్న, పాలు, పెరుగు, చక్కెర కలిపిన పంచామృతాన్ని నైవేద్యంగా పెడతారు. ఎందుకంటే కృష్ణుడికి అత్యంత ఇష్టమైనవి అవే. మట్టి కుండలో పెరుగు, వెన్న వేసి ఎత్తుగా కట్టి ఉట్టి కొట్టే సంప్రదాయం ఉత్తర భారతంలో దహీ హండి అని, మన తెలుగు రాష్ట్రాల్లో ఉట్టి కొట్టడం అని ప్రసిద్ధి. ఇది కేవలం ఆట కాదు. ఎత్తులో ఉన్న లక్ష్యాన్ని జట్టుగా కలిసి సాధించాలనే జీవన సూత్రాన్ని, మానవ ప్రయత్నానికి దైవ సహాయం తోడైతే ఏదైనా సాధ్యమవుతుందనే సందేశాన్ని ఇస్తుంది.అలాగే ఈరోజు ప్రతి కృష్ణాలయంలో భాగవత పారాయణం, భగవద్గీత పారాయణం జరుగుతుంది. దశమ స్కంధం చదివితే సంతానం కలుగుతుందని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం. ఇస్కాన్ ఆలయాల్లో, ద్వారక, మధురా, బృందావనం, ఉడిపి వంటి క్షేత్రాల్లో జరిగే వేడుకలు కన్నుల పండుగగా ఉంటాయి. శ్రీకృష్ణుని 108 నామాలను జపించడం, గోపూజ చేయడం ఈరోజు విశేష ఫలితాన్ని ఇస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.కృష్ణుడి జీవితంలోని ప్రతి దశ మనకు ఒక సనాతన సత్యాన్ని బోధిస్తుంది. బాల్యంలో పూతన, శకటాసురుడు, కాళీయుడిని సంహరించడం ద్వారా చిన్న వయసులోనే చెడుపై పోరాడాలని నేర్పాడు. గోవర్ధనగిరిని ఎత్తి ఇంద్రుడి గర్వభంగం చేయడం ద్వారా ప్రకృతిని పూజించాలని, దేవుడు రాయిలో కాదు ప్రకృతిలో ఉన్నాడని చాటాడు. రాసలీల ద్వారా ప్రేమకున్న పవిత్రతను, భక్తుడికి భగవంతుడికి మధ్య ఉండే అనుబంధాన్ని తెలియజేశాడు. చివరకు కురుక్షేత్రంలో అర్జునుడికి గీత బోధించి, మానవుడు ఎలా బతకాలో నేర్పిన ఆదిగురువు అయ్యాడు.అందుకే కృష్ణాష్టమి అంటే ఒక పుట్టినరోజు వేడుక కాదు, అది ధర్మం మళ్లీ పుట్టిన రోజు. అధర్మం ఎంత బలంగా కనిపించినా, చివరకు ధర్మమే గెలుస్తుందనే భరోసా ఇచ్చే రోజు. నేటి కలియుగంలో మన ఇంట్లో చిన్న కృష్ణుడు నవ్వుతూ తిరగాలంటే, మన మనసులోని కంసుడిని అంటే అహంకారాన్ని, అసూయను, ద్వేషాన్ని చంపుకోవాలి. అప్పుడే ప్రతి ఇల్లు గోకులం అవుతుంది, ప్రతి హృదయం బృందావనం అవుతుంది. ఆ దివ్య బాలగోపాలుడి కృప మనందరిపై ఉండాలని కోరుకుందాం.

**- గద్దబోయిన గురునాథ్ యాదవ్**

# 'హౌసింగ్ బోర్డు' భూములు మాయం..?

- **బౌరంపేట 472లో భారీ భూస్కామ్.. 6.20 ఎక్కరాలకు స్కెచ్**
- **అందినకాడికి దండుకుంటున్న కబ్జాదారులు**
- **చర్యలు తీసుకోవడంలో విఫలమౌతున్న హౌసింగ్ బోర్డ్ అధికారులు**
- **100 కోట్ల భూస్కామ్ కి తెరలేపిన నాన్ 'లోకల్ మాఫియా'**
- **ధనార్జనే ధ్యేయంగా ప్లాట్ల అమ్మకాలు.. లబోదిబోమంటున్న కొనుగోలుదారులు**







**మేడ్చల్ జిల్లా బ్యూరో, నవతరం:** దుండిగల్ మండల పరిధిలోని బౌరంపేట లోని ప్రభుత్వ భూములు ఆక్రమించి అందినకాడికి దండుకుంటున్నారు కేటుగాళ్లు. సర్వే నంబర్ 472 లోని సుమారు ఎకరాలు 6.20 గుంటలు ఆక్రమించి అక్రమంగా డంపింగ్ చేస్తూ.. అమ్మకాలు కొనసాగిస్తున్నారు కబ్జాదారులు. ప్రైవేట్ వెంచర్ ను తలపించేలా ప్లాట్ లు ఏర్పాటు చేసి ఒక్కో ప్లాట్ 5,00,000 రూపాయల నుండి 20,00,000 రూపాయలకు అమ్మి జల్సా చేస్తున్నారు ఇక్కడి కబ్జాదారులు. బౌరంపేట - గండిమైసమ్మ ప్రధాన రహదారి పక్కనే పరిమే లొకేషన్ లో ఈ భూములు ఉన్నందున కబ్జాదారుల కన్ను ఈ భూములపై పడింది. స్థానిక, గ్రామస్తులైన సుమారు పదిమంది వద్ద ఒక ఎకరం 1.5 కోట్ల కు కొనుక్కున్నాం అని చెప్పుకుంటున్న సదరు కబ్జాదారుడు.. బహిరంగంగానే ప్లాట్ ల అమ్మకాలు కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే సదరు భూములు అమ్ముకుని రెండు కోట్ల రూపాయలు వసూలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. 472 లోని ప్రభుత్వ భూముల అమ్మకాలపై స్థానికులు, సామాజిక కార్యకర్తలు ఎవరైనా ప్రశ్నిస్తే.. నా దగ్గర పట్టా పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయి అంటూ 'తప్పుడు సమాధానాలు చెబుతూ.. పబ్బం గడుపుకుంటున్నారు'. గత రెండు సంవత్సరాల క్రితం ఇక్కడ వెలిసిన 6 అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన రెవెన్యూ అధికారులు తాజాగా అయిదు బేస్మెంట్ లను సైతం తొలగించి 'GOVT. OF TELANGANA – TELANGANA HOUSING BOARD, THIS LAND BELONGS TO TELANGANA HOUSING BOARD TRESS PASSERS WILL BE PROCECUTED' అని సూచిక 4 బోర్డులు ఏర్పాటు చేసి అందులోకి ఎవరూ వెళ్ళకుండా క్రంచ్ కొట్టారు. అయినా సదరు భూకబ్జాదారుడు తన ప్లాట్ ల అమ్మకాలు కొనసాగిస్తున్నాడంటే అతిషయోక్తి కాదు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నా 'హౌసింగ్ బోర్డ్, రెవెన్యూ అధికారులు' కాసింత ఉదాసీనత పాటించి పరోక్ష సహకారం అందించినట్టు తెలుస్తుంది. ఇదే కబ్జాదారులకు వరమైంది. ఏకంగా ప్రైవేట్ వెంచర్ ను తలపించేలా ఒక్కో ప్లాట్ 75 గజాలుగా విభజించి, 30 ఫీట్ – 40 ఫీట్ రోడ్లు అంటూ అమాయక ప్రజలకు కత్తిపెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా ఇక్కడి భూకబ్జాలపై స్పందించి, అమ్మకందారులపై చార్యాలు తీసుకునే దిశగా అడుగులు వేయాలని దిల్ (హౌసింగ్ బోర్డు) అధికారులకు సూచనలు చేస్తున్నారు స్థానిక ప్రజలు.

# 'గురువే..' జాతి భవిష్యత్తుకు శిల్పి

- కొఠారి కమిషన్ నుంచి NEP 2020 వరకు ఒకే మాట - గురువును కాపాడండి
- చెట్టుగా వంచకపోతే మ్రానుగా వంగదు - గురువు పాత్రపై ఆత్మవిమర్శ



గూగుల్ సమాచారం ఇస్తుంది, గురువు విచక్షణ నేర్పుతాడు - నేటి విద్యా వ్యవస్థకు దిశానిర్దేశంగురుపూజోత్సవం అంటే కేవలం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున పూలదండలు వేసి, శాలువాలు కప్పి, సన్మానాలు చేసి, ఫోటోలకు ఫోజలిచ్చే రోజ కాదు, అది గురువు తనను తాను ప్రశ్నించుకునే రోజ, శిష్యుడు తన జీవితాన్ని మలుపు తిప్పిన వ్యక్తిని కృతజ్ఞతతో గుర్తు చేసుకునే రోజ, సమాజం తన భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పిని గౌరవించుకునే రోజ, ఒకప్పుడు గురువు అంటే దైవం, నేడు గురువు అంటే ఉద్యోగం, ఈ రెండు పదాల మధ్యనే భారతీయ విద్యా వ్యవస్థ భవిష్యత్తు ఆగిపోయింది, భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్న స్థానం అద్వితీయం, వేదాలు గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కంటే ఎత్తులో నిలబెట్టి గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః, గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అని చెప్పాయి, అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా, చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః అని అజ్ఞానపు చీకటిలో ఉన్న మన కళ్ళను జ్ఞానపు కాటుకతో తెరిపించిన వాడే గురువు అని నిర్వచించాయి, పాశ్చాత్య దేశాల్లో టీచర్ అంటే సబ్జెక్టు చెప్పేవాడు, భారతీయ సంస్కృతిలో గురువు అంటే జీవితాన్ని చెప్పేవాడు, గురుకులంలో విద్యార్థి వేదమే కాదు, వంట చేయడం, ప్రకృతితో మమేకం కావడం నేర్చుకున్నాడు, నేడు ఫిన్లాండ్ లో గురువు కావాలంటే Ph.D తప్పనిసరి, అక్కడ ఉపాధ్యాయ వృత్తికి డాక్టర్, ఇంజనీర్ కంటే ఎక్కువ గౌరవం, ఎక్కువ జీతం, టాప్ 10% విద్యార్థులే టీచర్లు అవుతారు, పరీక్షలు లేవు, హోంవర్క్ లేదు, కానీ నేర్చుకోవడం ఉంది, గురువుకు పూర్తి స్వేచ్ఛ ఇస్తారు, జపాన్ లో గురువును సెన్సై అంటారు, జీవిత మార్గదర్శి అని అర్థం, విద్యార్థి ముందు తరగతి గదిని గురువు స్వయంగా శుభ్రం చేసి క్రమశిక్షణ నేర్పుతాడు, సింగపూర్ లో ప్రతి గురువుకు ఏడాదికి 100 గంటల శిక్షణ తప్పనిసరి, అమెరికాలో గురువు కేవలం బోధకుడు కాదు, మెంటార్, మన దగ్గర మాత్రం గురువుకు ఎన్నికల డ్యూటీ, జనగణన డ్యూటీ, యాప్ లలో ఫోటోలు పెట్టే డ్యూటీ, మధ్యాహ్న భోజన లెక్కలు, ఫిన్లాండ్ లో గురువు దేశ నిర్మాత, మన దగ్గర గురువు డేటా ఎంట్రీ ఆపరేటర్, ఈ తేడా మారనంత వరకు మనం విజ్ఞాన రంగంలో వారితో పోటీ పడలేం, గూగుల్ సమాచారం ఇస్తుంది, ChatGPT సమాధానం ఇస్తుంది, కానీ గురువు విచక్షణ నేర్పాలి, భారత ప్రభుత్వం వేసిన కమిటీలు కూడా ఇదే చెప్పాయి, •రాధాకృష్ణన్ కమిషన్ 1948-49 గురువు జీతం, గౌరవం పెంచకపోతే దేశం ముందుకు వెళ్లదు అని, ముదలియార్ కమిషన్ 1952-53 గురువులకు శిక్షణ లేకపోతే పాఠ్య ప్రణాళిక మార్చినా ప్రయోజనం లేదు అని, కొఠారి కమిషన్ 1964-66 The destiny of India is being shaped in her classrooms, భారత భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటోంది అని, యశ్ పాల్ కమిటీ 1993 Learning Without Burden, భారం లేకుండా నేర్చుకోవడం అని, NEP 2020 గురువును బోధనేతర డ్యూటీల నుంచి తప్పించాలి, ఏడాదికి 50 గంటల శిక్షణ తప్పనిసరి అని, 1948 నుంచి 2020 వరకు 75 ఏళ్లుగా అన్ని కమిటీలు ఒకటే చెప్పాయి, విద్యా విధానం కాగితాల్లో కాదు, గురువులో మార్పు రావాలి, పెద్దలు చెప్పిన సామెతలు గురువు లేని విద్య గుడ్డి విద్య, చెట్టుగా వంచకపోతే మ్రానుగా వంగదు, అక్షరం లేని ఇల్లు అంధకారం, గురువును గౌరవించని సమాజం ఎదగదు అని, నేటి సమాజంలో గురువు పాత్రను మూడు కోణాల్లో చూడాలి, ఒకటి మార్కులు ఇచ్చేవాడు కాదు, మనిషిని తయారుచేసేవాడు కావాలి, 90% మార్కులు వచ్చిన విద్యార్థికి మనిషిగా ఎలా బతకాలో తెలియడం లేదు, ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు పెరుగుతున్నాయి, విద్యా దదాతి వినయం అని చెప్పినట్లు విద్య వినయాన్ని ఇవ్వాలి, అహంకారాన్ని కాదు, రెండు చెప్పేవాడు కాదు, వినేవాడు కావాలి, 20 ఏళ్ల క్రితం నోట్సు ఇప్పటికీ చెప్పే గురువు అవసరం లేదు, AI ని శత్రువుగా కాకుండా ఆయుధంగా వాడుకునే గురువు కావాలి, మూడు వృత్తి కాదు, యజ్ఞంగా భావించాలి, గురుత్వం ఉద్యోగం కాదు, తపస్సు, ప్రభుత్వం జీతాలు పెంచాలి, సమాజం గౌరవించాలి, కానీ గురువు తన వృత్తిని జాతి కోసం చేసే యజ్ఞంగా భావించాలి, చివరిగా గురుపూజోత్సవం రోజున పూలదండ వేయడం కాదు, ఆ గురువు చెప్పిన ఒక్క మంచి మాటను జీవితంలో పాటించడమే అసలైన పూజ, గురువు లేని విద్య, వెలిగించని దీపం లాంటిది, దీపం ఉంటుంది, వత్తి ఉంటుంది, నూనె ఉంటుంది, కానీ వెలుగు ఉండదు, నేటి భారతానికి కావలసింది సిలబస్ పూర్తి చేసే టీచర్లు కాదు, జీవితాన్ని వెలిగించే, జాతిని నిర్మించే గురువులు, గురువు తనను తాను దైవంగా కాదు, నిరంతర విద్యార్థిగా మార్చుకున్నప్పుడే భారత విద్యా వ్యవస్థ ప్రపంచానికి గురువు అవుతుంది.

వ్యాసకర్త: డా. నిమ్మాన దాస్

# నేటి సమాజానికి కృష్ణుని ఆదర్శాలు ఎలా ఉపయోగపడతాయి

**1. కర్మయోగం - ఫలాపేక్ష లేని కర్తవ్యం:** నేటి యువత ఉద్యోగంలో, చదువులో ఫలితం గురించే ఆలోచించి ఒత్తిడికి, ఆత్మహత్యలకు గురవుతున్నారు. కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన అన్న గీతా వాక్యం ద్వారా నీ పని నువ్వు నిష్కామంగా, శ్రద్ధగా చేయి, ఫలితం దానంతట అదే వస్తుందని కృష్ణుడు బోధించాడు. ఇది పాటిస్తే డిప్రెషన్ తగ్గుతుంది.

**2. సమతా భావం - స్థితప్రజ్ఞత:** సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ అని చెప్పినట్లుగా సుఖంలో పొంగకుండా, దుఃఖంలో కుంగకుండా ఉండే తత్వం నేటి సమాజానికి ఎంతో అవసరం. సోషల్ మీడియా యుగంలో చిన్న విమర్శకే కుంగిపోయే వారికి కృష్ణుడి స్థితప్రజ్ఞత గొప్ప పాఠం.

**3. ధర్మం కోసం నిలబడే ధైర్యం:** అధర్మం ఎక్కడ జరిగినా, అది సొంత బంధువులైనా, గురువులైనా ధర్మం వైపు నిలబడాలని కురుక్షేత్రం ద్వారా చూపించాడు. నేటి సమాజంలో అవినీతి, అన్యాయం, అక్రమాలపై పోరాడే నైతిక ధైర్యాన్ని కృష్ణతత్వం ఇస్తుంది.

4. నిస్వార్థ స్నేహం: కుచేలుడి లాంటి పేద మిత్రుడిని కూడా ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని, అష్టైశ్వర్యాలు ఇచ్చిన నిజమైన స్నేహశీలి కృష్ణుడు. కులం, ధనం, పదవి చూడని స్నేహం, మానవ సంబంధాలకు విలువ ఇవ్వడం ఆయన నుంచి నేర్చుకోవాలి.

**5. మహిళా గౌరవం:** ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో ఆమె మానాన్ని కాపాడి, 16 వేల మంది స్త్రీలకు నరకాసురుడి చెర నుంచి విముక్తి కల్పించి వారికి అభయం ఇచ్చి, సమాజంలో గౌరవంగా బతికేలా చేసిన సంఘ సంస్కర్త కృష్ణుడు.

**6. పర్యావరణ, గోసేవ:** గోవులను, గోపాలకులను కాపాడిన గోపాలుడు, గోవర్ధనగిరిని ఎత్తి ప్రకృతిని ఆరాధించాలని చాటిన తొలి పర్యావరణ వేత్త శ్రీకృష్ణుడు. చెట్లు, జంతువులను ప్రేమించాలనే సందేశం ఆయన లీలల్లో కనిపిస్తుంది.

**7. నాయకత్వ లక్షణం:** రాజ్యం లేకపోయినా, సైన్యం లేకపోయినా కేవలం మాటతో, తెలివితో పాండవులను గెలిపించిన గొప్ప వ్యూహకర్త, మేనేజ్మెంట్ గురువు శ్రీకృష్ణుడు.మొత్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి అంటే కేవలం ఉట్టి కొట్టడం, స్వీట్లు పంచుకోవడం, పిల్లలకు వేషాలు వేయడం మాత్రమే కాదు, ఆయన జీవితాన్ని, గీతా సారాన్ని ప్రతి ఇంట్లో, ప్రతి హృదయంలో నింపుకోవడం. ప్రతి వ్యక్తి తనలోని అర్జునుడిలోని సందేహాన్ని, భయాన్ని వదిలి, తనలోని కృష్ణుడిని అంటే ఆత్మవిశ్వాసాన్ని, ధర్మాన్ని మేల్కొలిపినప్పుడే నిజమైన జన్మాష్టమి అవుతుంది. ఆ దివ్య బాలగోపాలుడి కృప, ఆ జగద్గురువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుందాం.





డా. ఉలాల కోదండ రామ్ యాదవ్

# లోకానికి గీతను పంచిన జగద్గురువు

ధర్మ సంస్థాపన కోసం అవతరించిన లీలా మానుష వేషధారి - ద్వాపరం నుంచి కలియుగం వరకు చెరగని ఆదర్శమూర్తిభగవద్గీతే జీవనమార్గం - కృష్ణతత్వం నేటి సమాజానికి దిక్సూచియదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం, పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే అన్న భగవద్గీత వాక్యానికి ప్రతిరూపంగా, అధర్మం పెచ్చుమీరినప్పుడు ధర్మాన్ని నిలబెట్టడానికి శ్రీమహావిష్ణువు ఎత్తిన అష్టమ అవతారమే శ్రీకృష్ణావతారం. శ్రావణ బహుళ అష్టమి, రోహిణి నక్షత్రం, అర్ధరాత్రి వేళ, వృషభ లగ్నం, అష్టమి చంద్రుడు వృషభ రాశిలో సంచరించే శుభ ముహూర్తంలో కంసుడి చెరసాలలో దేవకీ వసుదేవులకు బాలకృష్ణుడిగా జన్మించిన ఆ పుణ్యతిథినే యావత్ భారతదేశం శ్రీకృష్ణ జన్మాష్టమిగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటుంది. యాదవ వంశంలో జన్మించి యదుకులాన్ని ఉద్ధరించి, లోకానికి భగవద్గీతను అందించిన ఆ యాదవ కులభూషణుడి జయంతి యాదవ జాతికే కాదు యావత్ మానవాళికే పర్వదినం. ద్వాపరయుగంలో పుట్టినా, కలియుగంలో కూడా ఆయన మాటే వేదం, ఆయన బాటే మార్గం.శ్రీకృష్ణుని జననం వెనుక ఒక గొప్ప పరమార్థం ఉంది. తన చెల్లెలి ఎనిమిదవ సంతానం చేతిలో తనకు మరణం ఉందని ఆకాశవాణి చెప్పడంతో కంసుడు దేవకీ వసుదేవులను చెరసాలలో బంధిస్తాడు. వారి ఏడుగురు పిల్లలను అతి కిరాతకంగా చంపుతాడు. ఎనిమిదవ వాడైన శ్రీకృష్ణుడు జన్మించగానే ఆ చెరసాలలోనే అద్భుతాలు జరుగుతాయి. సంకెళ్లు విడిపోతాయి, తలుపులు తెరుచుకుంటాయి, కాపలాదారులు మాయానిద్రలోకి జారుకుంటారు. అప్పుడు వసుదేవుడు ఆ బాలుడిని బుట్టలో పెట్టుకుని యమునా నదిని దాటి గోకులంలోని నందుడు, యశోదల ఇంటికి చేరుస్తాడు. ఆ సమయంలో యమునా నది పొంగుతూ దారి ఇవ్వడం, ఆదిశేషుడు గొడుగు పట్టడం వంటి అద్భుతాలు జరిగాయని భాగవతం చెబుతుంది. అక్కడ అప్పుడే పుట్టిన యోగమాయను తీసుకువచ్చి దేవకీదేవి పక్కన ఉంచుతాడు. అక్కడి నుంచే ఆ లీలామానుష విగ్రహధారి కథ మొదలవుతుంది. కారాగారంలో పుట్టిన పరమాత్మ, రేపల్లెలో వెన్న దొంగగా, గోకులంలో బాలగోపాలుడిగా ఎదిగి, చివరకు ద్వారకాధీశుడిగా, గీతాచార్యుడిగా ఎదిగిన వైనం సనాతన ధర్మంలోని అత్యంత మధురమైన ఘట్టం.పురాణాలు శ్రీకృష్ణుని దివ్యత్వాన్ని వర్ణిస్తూ అనేక శ్లోకాలను అందించాయి. అందులో భాగవత పురాణంలోని ఈ శ్లోకం నిత్య పారాయణానికి ఎంతో విశిష్టమైనది.

కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే|
ప్రణత క్లేశ నాశాయ గోవిందాయ నమో నమః ||

వసుదేవుని కుమారుడైన కృష్ణునికి, దుఃఖములను హరించే హరికి, పరమాత్మ స్వరూపునికి, శరణు జొచ్చిన వారి క్లేశములను నశింపజేసే గోవిందునికి నమస్కారము అని దీని అర్థం. ఈ ఒక్క శ్లోకంలోనే కృష్ణుడి సర్వవ్యాపక తత్వం, శరణాగత వత్సలత ఇమిడి ఉన్నాయి. ఈ శ్లోకాన్ని స్మరించినంత మాత్రానే సకల కష్టాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.వేదాల సారమే గీత. ఉపనిషత్తుల సారాన్ని, వేదాంత విజ్ఞానాన్ని సామాన్య మానవుడికి అర్థమయ్యే రీతిలో, యుద్ధభూమిలో అర్జునుడికి బోధించిన జగద్గురువు శ్రీకృష్ణుడు. ఆయన కేవలం ఒక దేవుడు మాత్రమే కాదు, సంపూర్ణ మానవుడు ఎలా జీవించాలో చూపిన ఉత్తమ జీవన విధానానికి ప్రతీక. బాల్యంలో పూతన, శకటాసురుడు, తృణావర్తుడిని సంహరించిన బాలకృష్ణుడిగా, వెన్న దొంగగా, యవ్వనంలో గోపికా మనోహరుడిగా, కౌమారంలో కంస, కాళీయ, కేశి వంటి రాక్షసులను సంహరించిన వీరుడిగా, రాజనీతిజ్ఞుడిగా, స్నేహానికి ప్రతిరూపంగా, భగవద్గీతను బోధించిన తత్వవేత్తగా ఆయన జీవితంలోని ప్రతి ఘట్టం ఒక సందేశాన్ని ఇస్తుంది. అందుకే కృష్ణం వందే జగద్గురుమ్ అన్నారు పెద్దలు. ఆయనలో బాల్యపు అల్లరి ఉంది, యవ్వనపు శృంగారం ఉంది, రాజకీయ చతురత ఉంది, యోగి నిర్లిప్తత ఉంది. అందుకే ఆయన సంపూర్ణావతారం, షోడశ కళా ప్రపూర్ణుడు.ఆధ్యాత్మిక చింతనలో చూస్తే కృష్ణతత్వం అంటే ప్రేమతత్వం, ఆనందతత్వం. కృష్ణుడు ప్రేమకు, ఆనందానికి, నిత్యోత్సాహానికి ప్రతీక. ఎన్ని కష్టాలు వచ్చినా చిరునవ్వు చెరగని స్థితప్రజ్ఞతను కృష్ణుడి నుంచి నేర్చుకోవాలి. కంసుడి చెరసాలలో పుట్టి, రేపల్లెలో పెరిగి, తన బాల్యమంతా రాక్షసులతో పోరాడుతూ, చివరకు తన సొంత వంశం కళ్ల ముందే నాశనం కావడాన్ని చూసినా, కురుక్షేత్ర సంగ్రామాన్ని నడిపించినా ఆయన జీవితం సంఘర్షణల మయం. అయినా ఎక్కడా ఆయన బాధపడలేదు, వెనుకడుగు వేయలేదు. వేణువును వదలలేదు, చిరునవ్వును చెరగనీయలేదు. కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే, ఫలితాన్ని భగవంతునికి వదిలేయాలనే కర్మయోగ సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన మహాయోగి శ్రీకృష్ణుడు. మనిషి జీవితంలో భయం, సందేహం, ఆందోళన, నిరాశ వచ్చినప్పుడు భగవద్గీతలోని ఒక్క శ్లోకం చదివితే చాలు, మనసుకు స్వాంతన లభిస్తుంది. అందుకే గీతను విశ్వ మానవాళికి ఆధ్యాత్మిక రాజ్యాంగంగా, మనోవిజ్ఞాన శాస్త్రంగా పేర్కొంటారు.నేటి ఆధునిక, కలియుగ సమాజంలో శ్రీకృష్ణుని ఆదర్శాలు గతంలో కంటే ఎక్కువగా అవసరం ఉన్నాయి. భౌతిక సుఖాల వెంట పరుగెడుతూ మానసిక ప్రశాంతతను కోల్పోతున్న నేటి తరానికి, బంధాలను తెంచుకుంటున్న నేటి కుటుంబ వ్యవస్థకు కృష్ణుడి బోధనలు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తాయి.

# ఉత్తరాంధ్ర గడ్డ నుంచి రాష్ట్ర ఉద్యోగ సామ్రాజ్యాన్ని ఏలిన 'ధీరుడు'

- ఉద్యోగం కోసం కాదు.. ఉద్యమం కోసం పుట్టిన నేత - **చౌదరి పురుషోత్తం నాయుడు**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 03 (నవతరం):** ఆముదాలవలస తాలూకా ఉపాధ్యక్షుడిగా మొదలై.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చరిత్ర సృష్టించిన దార్శనికుడు!వామపక్ష విప్లవ కుటుంబం నుంచి వచ్చిన ఉద్యమ సింహం.. స్వాతంత్ర్య సమరయోధుల వారసుడిగా జెండా పట్టిన యోధుడు!ఉద్యోగం ఊడినా.. ఉద్యమం వీడని నిఖార్సయిన నాయకుడు - రిటైర్మెంట్ తర్వాత కూడా పెన్షనర్ల కోసం అవిశ్రాంత పోరాటం!3న ఎన్జీవో హోంలో పుట్టినరోజు వేడుకలు - 6న ఆస్ట్రేలియా నుంచి స్వదేశానికి రాకతో జిల్లా అంతా పండగ వాతావరణం!ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయిలో ఎదిగిన తొలి ఎన్జీవో నేత, ఉద్యోగుల హక్కుల కోసం అర్ధ శతాబ్దం పాటు అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ సూర్యుడు, వామపక్ష విప్లవ భావజాల, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ వారసుడు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్జీవోల ఆత్మబంధువు శ్రీ చౌదరి పురుషోత్తం నాయుడు గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శ్రీకాకుళంలోని స్థానిక ఎన్జీవో హోంలో గురువారం ఉదయం 9 గంటలకు జిల్లా ఎన్జీవోల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతు సాయిరాం, వల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, జిల్లా నాయకత్వం, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారని, ప్రస్తుతం ఆయన ఆస్ట్రేలియాలో కుమారుడు, పైలట్ సతీష్ వద్ద పర్యటనలో ఉన్నారని, అక్కడ ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు, తన కుటుంబ మిత్రుడు నల్లి ధర్మారావు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, 6వ తేదీన స్వదేశానికి తిరిగి వస్తున్నారని, ఆయన రాకతో జిల్లా ఎన్జీవో వర్గాల్లో, పెన్షనర్ల వర్గాల్లో పండగ వాతావరణం నెలకొందని, ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అభిమానులు, నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారని తెలిసింది.ఆయన ప్రస్థానం ఒక స్ఫూర్తి.. ఒక చరిత్ర.. ఒక పాఠం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోల ఉద్యమ చరిత్రను తిరగేస్తే చౌదరి పురుషోత్తం నాయుడికి ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన, గౌరవప్రదమైన స్థానం ఉందని, ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి రాష్ట్ర ఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తొలి నాయకుడు ఆయనేనని, అంతకు ముందు రాష్ట్ర నాయకత్వం అంతా కోస్తా, రాయలసీమకే పరిమితమై ఉండేదని, ఉత్తరాంధ్ర ఉద్యోగుల గొంతుకను రాష్ట్ర స్థాయిలో బలంగా, దీటుగా, ధైర్యంగా వినిపించిన ఘనత ఆయనకే దక్కుతుందని చరిత్ర చెబుతోందని, ఆముదాలవలస తాలూకా ఎన్జీవోల సంఘం ఉపాధ్యక్షుడిగా తన ఉద్యమ జీవితాన్ని ప్రారంభించిన ఆయన, అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా ఉపాధ్యక్షుడుగా, జిల్లా అధ్యక్షుడుగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, రాష్ట్ర సహకార్యదర్శిగా, చివరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సంస్థాగత ఎన్నికల సందర్భంగా కొన్ని రోజులు రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేసి తన సత్తా చాటారని, వాణిజ్య పన్నుల శాఖలో సాధారణ ఉద్యోగిగా చేరి, క్యాష్ బ్యాలెన్స్ విధానానికి శ్రీకారం చుట్టి, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, సంస్థాగతంగా ఎన్నో ప్రణాళికలు రచించి, ప్రభుత్వం దృష్టిని ఆకర్షించారని, జిల్లా ఎన్జీవోల సంఘానికి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగా పనిచేసి, వేలాది మంది ఉద్యోగులకు అండగా నిలిచారని, కొన్నిసార్లు అధికారులు ఇబ్బందులకు గురిచేసినా, ఉద్యోగుల పక్షాన నిలబడి, వారి హక్కుల కోసం పోరాడి, ఆ శాఖలోనే కాదు, జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులందరికీ సుపరిచితుడయ్యారని, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, ఏ ముఖ్యమంత్రి ఉన్నా, ఏ మంత్రి ఉన్నా వారితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ, ఉద్యోగుల సమస్యలను సామరస్యంగా, అవసరమైతే పోరాడి సాధించడమే ఆయన ప్రత్యేకత అని, దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఆయన ఉద్యమ జీవితం కొనసాగిందని, ఉద్యోగ విరమణ తర్వాత కూడా విశ్రాంతి తీసుకోకుండా, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి, పెన్షనర్ల సమస్యల కోసం ఇప్పటికీ అవిశ్రాంతంగా పోరాడుతున్న నిఖార్సయిన నాయకుడని నాయకులు కొనియాడుతున్నారని, ఎన్జీవో ఉద్యమంలో తనకు మొదటి గురువు, రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అశోక్ బాబు తనకు మంచి ఆత్మీయుడని, ఆయన స్ఫూర్తితోనే తాను ఉద్యమంలోకి వచ్చానని నాయుడు పలు సందర్భాల్లో చెప్పారని తెలిసింది.ఆయన వెనుక ఉన్న కుటుంబ నేపథ్యమే ఆయనలోని పోరాట స్ఫూర్తికి, నిబద్ధతకు, నిజాయితీకి కారణమని, తాత చౌదరి సత్యనారాయణ స్వాతంత్ర్య సమరయోధుడు, హుక్కు సంఘం నాయకుడు, పదేళ్లు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై పనిచేసిన ధీరుడు, తాతగారైన తిమ్మా పురుషోత్తం నాయుడు బ్రిటిష్ కాలంలో, జమిందారీ కాలంలో గ్రామానికి మునసబుగా పనిచేసి 'చౌదరి' అనే బిరుదు పొందారని, అసలు ఇంటి పేరు మల్లంపూడి వంశం అని, తండ్రి సత్తారావు, సోదరుడు శేషగిరిరావు సీపీఎం రాష్ట్ర నాయకులుగా వామపక్ష విప్లవ భావజాలంతో పనిచేసారని, మరో సోదరుడు నారాయణమూర్తి అలియాస్ బాబ్జీ తెలుగుదేశం పార్టీలో సర్పంచ్ గా, జెడ్పీ చైర్మన్ గా పనిచేసి, వామపక్ష, ప్రజాస్వామ్య భావజాలాల కలయికగా ఆ కుటుంబం ఉండేదని, తల్లి సంతానాన్ని నిపిడి శ్రీకాకుళం మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేశారని, సోదరుడు రమేష్ చౌదరి కూడా ఉద్యోగ నాయకుడిగా ఉన్నారని, కుమారుడు అవినాష్ ప్రస్తుతం టీడీపీలో క్రియాశీలకంగా ఉన్నారని, మరో కుమారుడు సతీష్ గతంలో శ్రీకాకుళం ఎన్జీవోల సంఘం నాయకుడిగా పనిచేసి ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పైలట్ గా స్థిరపడ్డారని, కుటుంబం మొత్తం ప్రజా సేవలోనే ఉందని, రాజకీయ అవకాశాలు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సన్నిహిత సంబంధాలు, విద్యావంతుడు కావడంతో రాజకీయాల్లోకి వెళ్తారని చాలా మంది భావించారని, కానీ పదవులను తిరస్కరించి, ఉద్యోగుల సేవకే, పెన్షనర్ల సేవకే అంకితమైన మహా నేత ఆయనని, అందుకే ఆయనను ఉద్యోగుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడిగా అభిమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు కొనియాడుతున్నారని తెలిసింది.

# మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయండి

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, నవతరం:** అంజయ్య నగర్, గచ్చిబౌలి ఇందిరా నగర్ లలో నెలకొన్న పలు సమస్యలపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన ను కలిసి ప్రజా ప్రయోజనార్థం సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన హైడ్రా కూల్చివేతల వలన భవనం మరియు బాత్రూంలు దెబ్బతిన్నాయని వాటికి మరమత్తులు చేపట్టి పునరుద్ధరించాలని, అలాగే అంజయ్య నగర్ మరియు ఇందిరా నగర్ స్మశానవాటిక లలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. బెల్ట్ షాపులు నిర్వహణ పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజలు మెయిన్ రోడ్ దాటాలంటే చాలా ప్రమాదకరంగా ఉందని, ఆక్సిడెంట్ లు కూడా జరుగుతున్నాయి కావున ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన చేపట్టాలన్నారు. ఖాలీస్థలాలు కబ్జాకు గురి కాకుండా వాటిలో అంగన్వాడీ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వినాయక నిమజ్జనం సమయంలో ప్రజలకు భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు తలెత్తకుండా, రోడ్లపై ఉన్న గుంతలు గుర్తించి మరమత్తులు చేయాలని, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండటం వలన ప్రజలకు ఇబ్బందులు కావున రోడ్ విస్తరణ పనులు చేపట్టాలని, కాలనీలలో పనికిరాకుండా ఉన్న కేబుల్ వైర్లు తొలగించి, వీధిలైట్లు లేని ప్రదేశాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై చెత్తాచెదారం, మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని, కమిషనర్ కూడా సానుకూలంగా స్పందిస్తూ అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకుని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, కార్యదర్శి మణిభూషణ్, మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జితేందర్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు విజయేందర్, సీనియర్ నాయకులు గణేష్, సంజీవ్, వెంకటేష్, ఆమని, సహదేవ్, ధనరాజ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నిరంతర పోరాటం



**పటాన్చెరు, నవతరం:** కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరాటంలో భాగంగా గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

**జీవో 97ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి: బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్**

కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ విమర్శించారు. విద్యార్థులు, యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. అదేవిధంగా జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. విద్యార్థులు, యువత హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని మాద్రి పృద్వీరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థి, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, విద్యార్థులు, ఎంవీపీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# కొండా సురేఖ అంశంపై అక్కడి నుంచే నిర్ణయం



**హైదరాబాద్, నవతరం:** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. పార్టీ నిర్దేశించిన లక్ష్మణ రేఖను దాటితే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిల విషయంలో ఏఐసీసీ నుంచి తుది నిర్ణయం వెలువడిందని, అధిష్ఠానం ఆదేశాల మేరకే సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించినట్లు వెల్లడించారు.

కొండా సురేఖ, చిన్నారెడ్డిలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా ఆరా తీసి అధిష్ఠానానికి నివేదిక సమర్పించినట్లు మల్లు రవి తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. చిన్నారెడ్డిని సైతం తెలంగాణ ప్రణాళికా సంఘం ఛైర్మన్ పదవి నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు.

## రామ మందిర ట్రస్టుకు కొత్త సీఈవో...

# స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, నవతరం:** అయోధ్య రామ మందిర నిర్మాణానికి అందిన విరాళాల్లో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇచ్చిన నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం చేయడంతో వారు ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు.

గురువారం హైదరాబాద్‌లో ఒవైసీ మీడియాతో మాట్లాడారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు తొలి సీఈవోగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నియమించడంపై ఒవైసీ స్పందించారు. "గతంలో చేసిన నియామకాలు ఎవరు చేశారు? ప్రభుత్వమే కదా? పార్లమెంటులో బిల్లు పెట్టి ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కూడా కోట్లాది రూపాయల దొంగతనం జరిగింది. ఇప్పుడు ఎవరిని నియమించుకున్నా అది ప్రభుత్వ ఇష్టమే. కానీ, ఆ దొంగతనం ఎవరు చేశారో ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు" అని అన్నారు.



ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదై, నివేదిక కూడా సిద్ధంగా ఉన్నప్పుడు దానిని ఎందుకు బయట పెట్టడం లేదని ఆయన నిలదీశారు. నమ్మకం పేరుతో ఓట్లు, అధికారం సంపాదించి కొందరు అందినకాడికి దోచుకున్నారని ఆరోపించారు.

**ఓటర్ల జాబితాపై సూచనలు**

తెలంగాణలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఒవైసీ అన్నారు. మ్యాపింగ్‌లో తేడాలు, ఒకే కుటుంబంలో ఆరుగురికి పైగా ఓటర్లు ఉన్న సందర్భాల్లో నోటీసులు జారీ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నోటీసులు అందుకున్న వారు వెంటనే విచారణకు హాజరై ఆధార్ కార్డు, ఇతర పత్రాలను సమర్పించాలని సూచించారు. కొందరు ఓటర్లు బతికే ఉన్నా, తమ చిరునామాలోనే నివసిస్తున్నా, చనిపోయినట్లుగా లేదా వేరే ప్రాంతానికి మారినట్లుగా తప్పుగా నమోదు చేస్తున్నారని ఫిర్యాదులను ప్రస్తావించారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం..

## ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి



**హైదరాబాద్, నవతరం:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు.

కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవతరం:** హైదరాబాద్ నగరంలో అత్యంత కీలకమైన చంచల్‌గూడ - సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఫ్లైఓవర్ డిజైన్లకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను పరిశీలించిన అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ఓపెన్ టాప్ జీపులో ప్రయాణిస్తూ ఫ్లైఓవర్‌ను పరిశీలించారు. రూ. 620 కోట్ల వ్యయంతో 3.2 కిలోమీటర్ల పొడవున నిర్మించిన ఈ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, అసదుద్దీన్ ఓవైసీ, క. రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.









# మోదీని అడిగే దమ్ముందా?..

# తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్



తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు.

తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# 'గంజా క్వీన్' నీతూ బాయిపై ఈడీ రైడ్స్





గంజాయి అక్రమ రవాణా కేసుల్లో కీలక నిందితురాలిగా ఉన్న నీతూ బాయి అలియాస్ 'గంజా క్వీన్'కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని 9 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. నీతూ బాయి, ఆమె అనుచరులతో సంబంధం ఉన్న నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడులు నగరంలో కలకలం రేపాయి.

తెలంగాణ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం 'ఈగల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్), ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గతంలో నీతూ బాయి, ఆమె ముఠాపై నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ విచారణను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 'నశా ముక్త్ భారత్' ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల కేసులపై కేంద్ర ఏజెన్సీలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ సోదాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన పలు కేసుల్లో నీతూ బాయి పరారీలో ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి.

ఈగల్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసిన ఈడీ, గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయం, దానిని ఎలా మళ్లించారనే దానిపై దృష్టి సారించింది. ముఖ్యంగా ఈ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన కోట్లాది రూపాయలను హవాలా మార్గాల్లో తరలించినట్లు ఈడీ బలంగా అనుమానిస్తోంది. గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుతో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది.

ఈ సోదాల్లో భాగంగా అక్రమ ఆర్జనలకు సంబంధించిన ఆధారాలు, ఆస్తి పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గంజాయి వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బును కుటుంబ సభ్యులు లేదా బినామీల పేర్లతో స్థిరాస్తులు, ఇతర ఆస్తులలో పెట్టుబడిగా పెట్టారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు.

నీతూ బాయి నివాసం, గంజాయి రిటైల్ అమ్మకాలకు అడ్డాగా మారిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె భర్త మున్నా సింగ్, కుమారులు గౌతమ్, గోవింద్, కుమార్తె ఈ వ్యాపారంలో పాలుపంచుకుంటూ గంజాయి ప్యాకింగ్, అమ్మకాలలో సహాయం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈగల్ అధికారులు జరిపిన దాడుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సహా పలువురు బానిసలు ఆమె ఇంటి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు.

అయితే, పలు కేసుల్లో నిందితురాలిగా ఉన్నప్పటికీ నీతూ బాయి అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. 2024లో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ఆమె నివాసంపై దాడి చేసి 20 కిలోల గంజాయి, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. సోదాలు ముగిసిన తర్వాత ఈ దర్యాప్తునకు సంబంధించిన పూర్తి వివరాలను ఈడీ వెల్లడించే అవకాశం ఉంది.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally (B.Tech, MBA, Journalism (NiMA), Ph.D(Hons) in Mass Communication & Journalism - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State Office: Plot No. A/9, Phase -I, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India.